లోక్‌అదాలత్‌కు ప్రమాద బీమా కేసులు

మాట్లాడుతున్న జడ్జి శరత్‌బాబు, పక్కన జడ్జిలు శ్రీనివాసరావు, నాగరాజ, జియా ఉద్దీన్

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో వాహన ప్రమాద కేసులు పరిష్కరించడానికి న్యాయమూర్తులు పలు చర్యలు చేపట్టారు. గురువారం జిల్లా కోర్టులో నగరంలోని అదనపు జిల్లా జడ్జిలు బీమా కంపెనీల ప్రతినిధులు, వారి న్యాయవాదులు, కేసులు దాఖలు చేసిన న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. న్యాయస్థానాల్లో బీమా కేసులు పెండింగ్‌లో ఉండి.. బాధితులకు సత్వర న్యాయం లభించనందున లోక్ అదాలత్ ద్వారా వాటిని పరిష్కరించేందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ్‌చక్రవర్తి చర్యలు చేపట్టారు. ఈమేరకు లోక్ అదాలత్ కార్యదర్శి సయ్యద్ జియా ఉద్దీన్ జిల్లా కోర్టులో సమావేశం ఏర్పాటు చేయించారు. నగరంలోని అదనపు జిల్లా న్యాయమూర్తులు ఆర్.శరత్‌బాబు, వై.నాగరాజ, సిహెచ్.వి.నాగశ్రీనివాసరావు పాల్గొన్నారు. జడ్జి శరత్‌బాబు మాట్లాడుతూ బీమా కంపెనీ అధికారులు ఉన్నత న్యాయస్థానాల్లో ఇచ్చిన తీర్పుల మేరకు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బాధితులకు నష్టపరిహారం వారి ఖాతాల్లో నేరుగా జమచేసేందుకు బీమా కంపెనీలు అంగీకరించాయి. జూలై 7న జరిగే మెగా లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యేందుకు అందరూ సహకరించాలని జడ్జి శరత్‌బాబు కోరారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యంగలశెట్టి శివసూర్యనారాయణ, బార్ కౌన్సిల్ సభ్యుడు బ్రహ్మారెడ్డితోపాటు పలువురు న్యాయవాదులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు.

మొబైల్ వదులు.. మైదానానికి కదులు

జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడల్లో ఉచిత శిక్షణ

జిమ్నాస్టిక్స్‌లో శిక్షణ పొందుతున్న చిన్నారులు

షటిల్ బ్యాడ్మింటన్‌లో..

గుంటూరుక్రీడలు, న్యూస్‌టుడే

వేసవి సెలవులు వచ్చేశాయ్. మనకు నచ్చిన ఆట ఆడుకుందాం రండి. సూర్యుడు రాకముందే మనం స్టేడియానికి వెళ్లి ఆడుకుని ఎంచక్కా ఇంటికి వచ్చేయొచ్చు. మళ్లీ సాయంత్రం కూడా ఎండ వేడి తగ్గాక హాయిగా ఆడుకుని చీకటి పడకముందే ఇంటికి వచ్చి స్నానం చేసి అన్నం తిని నిద్రపోవచ్చు. సెలవుల్లో సెల్‌ఫోన్లతో గడిపే కంటే ఆరుబయట మైదానంలోకి వెళ్లి ఆడుకుంటే ఎంతో ఉల్లాసంగా... ఉత్సాహంగా ఉండొచ్చు. ఆడుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగానూ ఉండొచ్చు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో వివిధ క్రీడాంశాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నారంట. మీరూ వస్తే అందరితో కలిసి హాయిగా ఆడుకుంటూ ఆనందంగా గడపొచ్చు.

ఏయే ఆటల్లో అంటే...

అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, ఫెన్సింగ్, జూడో, బాక్సింగ్, హాకీ, వాలీబాల్, జిమ్నాస్టిక్స్, రైఫిల్ షూటింగ్, సైక్లింగ్, కబడ్డీ, ఖోఖో తదితర క్రీడల్లో ఉచితంగానే శిక్షణ ఇస్తున్నారు. స్కేటింగ్, బ్యాడ్మింటన్, టెన్నిస్ రూ.500కే నేర్పిస్తున్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు నచ్చిన ఆట ఆడుకోవచ్చు. కోచ్‌లు దగ్గర ఉండి శిక్షణ ఇస్తున్నారు. బ్యాడ్మింటన్-20, జూడో-20, జిమ్నాస్టిక్స్-80, అథ్లెటిక్స్-45, సైక్లింగ్-14, స్కేటింగ్-40, వాలీబాల్-15, కబడ్డీ-25, బాస్కెట్‌బాల్-30, టెన్నిస్-25, ఫెన్సింగ్-20 మంది వంతున ఆడుతున్నారు. ఈనెల 31వ తేదీ వరకు క్రీడల్లో శిక్షణ ఉచితంగానే పొందొచ్చు. ఇక ఆలస్యమెందుకు అందరూ బి.ఆర్ స్టేడియానికి త్వరగా రండి.

జిల్లాలో శిక్షణ ఎక్కడంటే...

- ★ నంబూరు జడ్పీ హైస్కూల్, మంగళగిరి గీతాంజలి పాఠశాలల్లో **అథ్లెటిక్స్**
- ★ జడ్పీ కాంపౌండ్ గుంటూరులోని అరబిందో సొసైటీలో **ఆర్చరీ**
- ★ తాడికొండ ఇండోర్ స్టేడియం **బ్యాడ్మింటన్**
- ★ పొన్నూరులోని థామస్ పాఠశాల, డాన్‌బాస్కో పాఠశాలల్లో **ఫెన్సింగ్**
- ★ మంగళగిరి మండలం నూతక్కి జడ్పీ పాఠశాల, టీజేపీఎస్ పాఠశాలల్లో **ఫుట్‌బాల్**
- ★ చినకొండ్రుపాడు(ప్రత్తిపాడు)లో **సైక్లింగ్**
- ★ తెనాలిలోని డీఎస్ఏ సబ్ సెంటర్, మంగళగిరి మండలం రేవేంద్రపాడులో **హ్యాండ్‌బాల్**
- ★ మంగళగిరి గీతాంజలి పాఠశాలలో **ఖోఖో**
- ★ భాష్యం పాఠశాల, వేజండ్ల జడ్పీ పాఠశాల, నంబూరు జడ్పీ పాఠశాలల్లో **వాలీబాల్**
- ★ పొన్నూరు, తెనాలిలోని డీఎస్ఏ స్టేడియంలో **వెయిట్ లిఫ్టింగ్**

10న అండర్-23 వన్డే క్రికెట్ జట్టు ఎంపిక

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఈనెల 10వ తేదీన పిచుకులగుంటలోని క్రీడా మైదానంలో అండర్-23 వన్డే క్రికెట్ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు త్రిసభ్య కమిటీ సభ్యుల్లో ఒకరైన మాహతి శంకర్ తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి ఎంపికలు ప్రారంభమవుతాయన్నారు. 2002, సెప్టెంబరు 1వ తేదీ లోపు జన్మించిన వారు అర్హులన్నారు. 11న సీనియర్స్ వన్డే, టీ-20 జట్ల ఎంపిక చేస్తామన్నారు. క్రీడాకారులు ఎవరి క్రికెట్ కిట్ వారే వెంట తీసుకురావాలని సూచించారు.

మిర్చియార్డులో అక్రమాలు అరికట్టారా?

మంత్రి అచ్చెన్నాయుడు ఆరా

మిర్చియార్డు, న్యూస్‌టుడే: 'గుంటూరు మిర్చియార్డులో విజిలెన్స్ విచారణ ద్వారా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో సమీక్ష నిర్వహించి కొన్ని సూచనలు చేశాను. వాటిని ఎంత వరకు అమలు చేశారు. అక్రమాలు ఏమైనా అరికట్టారా?'.. అని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. మార్కెటింగ్ కమిషనర్ విజయసునీత, మార్కెటింగ్ జేడీ శ్రీనివాసరావు, కార్యదర్శి చంద్రిక తదితరులు ఆయన్ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా మిర్చియార్డు కార్యకలాపాలపై సమీక్షించారు. జీరో, కటింగ్, బిల్లు టు బిల్లు వ్యాపారాలు ఇప్పటికీ జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందని, వీటిని ఎందుకు నిలువరించలేక పోతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. దీంతో మిర్చియార్డు అధికారులకు ఏం చెప్పాలో పాలుపోక నీళ్లు నమిలారు. సీజన్ ముగుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అక్రమాలకు అడ్డుకట్ట వేసి అవినీతి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కమీషన్ ఏజెంట్ల లైసెన్స్‌లు కొత్తవి ఇన్ని ఇవ్వొచ్చు.. అని ఆరా తీశారు. ఇందుకు బ్యాంక్ గ్యారెంటీ పెట్టుకుని ఇచ్చేలా ఆలోచన చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 100 లైసెన్సుల వరకు దరఖాస్తులు వచ్చినా 44 మాత్రమే ఇచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు.

APSRTC

టెండరు ప్రకటన

పల్లె వెలుగు

జోన్-III, నెల్లూరు పరిధిలో గల 5 జిల్లాల లోని 26 ఖాళీ స్థలములను 15 సంవత్సరాల కాల వ్యవధితో వ్యాపార నిమిత్తం అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు టెండర్లు పిలువబడుచున్నవి. (1) Schedule Download : Start Date & Time : 10.05.2025, 10:30 hrs, End Date & Time : 28.05.2025, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line) : 29.05.2025, 10:30 hrs(Start) to 14:00 hrs(end), at Executive Director's Office, Nellore. (3) Tenders Opening Date & Time (Off-line) : 29-05-2025, at 15:00 hrs, at Executive Director's Office, Nellore. (4) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

T.No.:797(07)/OS-15/NLR(Zone-III)/2025-26, తేది:10.05.2025 సం/- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జోన్ - III, నెల్లూరు.

చిలుమూరులో సైనిక పాఠశాల ఏర్పాటుకు అనుమతులు

మాట్లాడుతున్న తులసీ విష్ణుప్రసాద్, శ్రీకాంత్

కొల్లూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలుమూరులో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో సైనిక పాఠశాల ఏర్పాటుకు శ్రీరామా రూరల్ పాఠశాల యాజమాన్యానికి అనుమతులు లభించాయి. తద్వారా ఈ పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రతిభావంతులైన విద్యార్థులు ఆరో తరగతిలో చేరి చదువుకునే అవకాశం లభించనుంది. సంబంధిత వివరాలను ఆపాఠశాల అధ్యక్షుడు కొలసాని తులసీ విష్ణుప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొలసాని శ్రీకాంత్ గురువారం చిలుమూరులో వెల్లడించారు. 1949లో ఏర్పాటు చేసిన శ్రీరామా రూరల్ పాఠశాల దశలవారీగా వృద్ధి చెందుతూ సైనిక పాఠశాల ఏర్పాటుకు ఇటీవల డిఫెన్స్ అకాడమీ నుంచి అనుమతులు లభించడంతో శ్రీరామా రూరల్ సైనిక పాఠశాలగా మారనుందని తెలిపారు. గతేడాది సైనిక పాఠశాల ఏర్పాటుకు దరఖాస్తు చేయగా సంబంధిత అధికారులు తమ పాఠశాలను సందర్శించి, పరిశీలించిన అనంతరం ఇటీవల అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2021లో పీపీపీ విధానంలో వంద సైనిక పాఠశాలల ఏర్పాటుకు అవకాశం కల్పించిందని ఈ ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో అర్హతల ఆధారంగా రెండు పాఠశాలలకు మాత్రమే అనుమతులు లభించాయని వాటిలో తమ పాఠశాల ఒకటని శ్రీకాంత్ తెలిపారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజయవాడ ఏరియా ఆఫీస్: 27-10-1/1, మొదటి అంతస్తు, ఉమియా నివాస్, అత్త రత్తయ్య వీధి, గవర్నర్ పేట, విజయవాడ-52002, ఫోన్: 0866-2571320.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికినీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
లోన్ ఖాతా నెం. 711400009482 శ్రీ దాట్ల నాగ వెంకట రామ రాజు (ఋణగ్రహీత), శ్రీమతి. దాట్ల ఉషా పార్వతి (సహ-ఋణగ్రహీత) విజయవాడ ఏరియా ఆఫీసు: ఫోన్ నెం: 9951534212 & 8686123959	షెడ్యూల్-ఎ: సేల్ డీడ్ నెం: 8291/2021 తేదీ 02/11/2021: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఇలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ, ఆత్మకూరు గ్రామం, డి.నెం.119/E, 119/D మరియు 120/1, మొత్తం 2747-4 చ.గ.లు లేదా 2297-18 చ.మీ.ల విస్తీర్ణంలో "టెంపుల్ ట్రీ అపార్ట్‌మెంట్" అనే పేరుగల నివాస ఆస్తిలో అవిభాజ్యపు వాటా స్థలం 66.4 చ॥గ॥ లేదా 55.51 చ॥మీ॥. హద్దులు: 1వ ఐటమ్: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరులు మరియు అభినందన హౌసింగ్ ఆస్తి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అభినందన హౌసింగ్ వారు అమ్మిన ఇతరుల ఆస్తి.	రూ. 36,27,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-	రూ. 3,62,700/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFVW2711400009482 IFSC Code:- HDFC0000109 Property Id:- VW2711400009482
షెడ్యూల్-బి: "టెంపుల్ ట్రీ అపార్ట్‌మెంట్", 1వ అంతస్తులో 1371 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు ప్లింత్ ఏరియాతో సహా) మరియు 100 చ॥అ॥ విస్తీర్ణం కారు పార్కింగ్ గల ఫ్లాట్ నెం.203. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.				
లోన్ ఖాతా నెం. 711400009483 శ్రీ దాట్ల నాగ వెంకట రామ రాజు (ఋణగ్రహీత), శ్రీమతి. దాట్ల ఉషా పార్వతి (సహ-ఋణగ్రహీత) విజయవాడ ఏరియా ఆఫీసు: ఫోన్ నెం: 9951534212 & 8686123959	షెడ్యూల్-ఎ: సేల్ డీడ్ నెం: 8290/2021, తేదీ 02/11/2021: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఇలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ, ఆత్మకూరు గ్రామం, డి.నెం.119/E, 119/D మరియు 120/1, మొత్తం 2747-4 చ.గ.లు లేదా 2297-18 చ.మీ.ల విస్తీర్ణంలో "టెంపుల్ ట్రీ అపార్ట్‌మెంట్" అనే పేరుగల నివాస ఆస్తిలో అవిభాజ్యపు వాటా స్థలం 43.4 చ.గ. లేదా 36.28 చ.మీ. హద్దులు: 1వ ఐటమ్: తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరులు మరియు అభినందన హౌసింగ్ ఆస్తి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అభినందన హౌసింగ్ వారు అమ్మిన ఇతరుల ఆస్తి.	రూ. 25,00,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-	రూ. 2,50,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFVW2711400009483 IFSC Code:- HDFC0000109 Property Id:- VW2711400009483
షెడ్యూల్-బి: "టెంపుల్ ట్రీ అపార్ట్‌మెంట్", 4వ అంతస్తులో 896.2 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా మరియు ప్లింత్ ఏరియాతో సహా) మరియు 100 చ॥అ॥ విస్తీర్ణం కారు పార్కింగ్ గల ఫ్లాట్ నెం.509. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం, ఉత్తరం: లిఫ్ట్ మరియు శూన్యాకాశం.				

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	24.05.2025 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	09.06.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	10.06.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు (with auto extension)

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆహ్వానిస్తున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువన చెప్పబడినవి:

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s. 4Closure వారిని సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి. జయప్రకాశ్ రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి. ఫోన్: 8686123959 & 9951534212

తేది: 09.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రక్తదానం ప్రాణదానమే

విద్యార్థినికి ప్రశంసాపత్రం అందిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, చిత్రంలో లింగమనేని కృష్ణప్రసాద్, డాక్టర్ రేవతి

పెదకాకాని, న్యూస్‌టుడే: రక్తదానం చేసిన వారు మరొకరికి ప్రాణదానం చేసినట్లే అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. తక్కెళ్లపాడులోని సిబార్ దంత వైద్య కళాశాల ఆర్థోడాంటిక్స్ విభాగం గురువారం ప్రపంచ తలసీమియా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. రక్తదానం చేసిన 125 మంది అధ్యాపకులు, విద్యార్థులకు ఆమె ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తలసీమియా బాధితులకు నెలవారీ పింఛను అందించి ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, ధూమపాన వ్యతిరేక ప్రచారం వంటి పలు సేవలు నిర్వహిస్తున్న సిబార్ డీన్ లింగమనేని కృష్ణప్రసాద్, విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ పి.రేవతి, సిబార్ డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య ఘటనపై ముమ్మర దర్యాప్తు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి మండలం నవులూరుకు చెందిన కోటేశ్వరరావు బుధవారం అర్ధరాత్రి దాటాక కాజ, పెదవడ్లపూడి మధ్య దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముమ్మర దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ మురళీకృష్ణ నేతృత్వంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్ ఘటనా ప్రదేశంలో ఆధారాలను సేకరించారు. వేలిముద్ర నిపుణులు అక్కడ నమూనాలను సేకరించారు. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు కూడా నిందితులు వదిలి వెళ్లడంతో వాటిపై ఉన్న వేలిముద్రలను సేకరించారు. కోటేశ్వరరావు ఆకుకూరలు వాహనాలకు లోడు చేసేందుకు వెళుతుంటాడని, అందులో భాగంగానే బుధవారం కూడా ఇంటి నుంచి వెళ్లాడని కుటుంబ సభ్యులు పోలీసులకు చెప్పారు. అప్పుడప్పుడూ నాటకాలు, డాన్స్ ప్రోగ్రాంలకు వెళుతుంటాడని వెల్లడించారు. ఈ క్రమంలో నిందితులు తెనాలికి చెందిన వారుగా భావిస్తున్నారు. సంఘటన జరిగిన రెండు గంటల్లోనే పోలీసులు హత్య కేసులో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. హత్య కేసులో ఆటోడ్రైవర్ సూత్రధారుడిగా అనుమానిస్తున్నారు. పథకం ప్రకారం ముగ్గురు వ్యక్తులు కలిసి ఈ దారుణానికి పాల్పడినట్లుగా భావిస్తున్నారు. మృతిచెందిన కోటేశ్వరరావుతోపాటు ఆటోడ్రైవర్ కూడా హిజ్రా వేషంలోనే ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, రిటైల్ ధర - 154, చికెన్ విత్‌స్కిన్ - 223, చికెన్ స్కిన్‌లెస్ - 254.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -134 రిటైల్ ధర 156 చికెన్ విత్ స్కిన్ - 226, చికెన్ స్కిన్‌లెస్ - 257.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 142, 151, 162 చికెన్ విత్ స్కిన్ - 274 చికెన్ స్కిన్‌లెస్ - 284.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 500 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

జ్ఞానదివ్య

మంగళగిరి, న్యూస్‌టుడే: ఉత్తరాఖండ్‌లో ఇటీవల జరిగిన ఏషియన్ జూనియర్ క్లాసిక్ ఉమెన్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున పాల్గొన్న తెనాలికి చెందిన క్రీడాకారిణి నాగం జ్ఞానదివ్య ప్లస్ 84 కేటగిరీలో రెండు రజతం, రెండు కాంస్య పతకాలు సాధించినట్లు జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్‌సందాని గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఆపరేషన్ సిందూర్‌పై ప్రజల హర్షం

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఉగ్రవాదుల ఏరివేతకు ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న ఆపరేషన్ సిందూర్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులతోపాటు అనేక దేశాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలో గురువారం రాత్రి ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్‌లో మహిళలు కూడా పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రంలో హై అలర్ట్ ఉన్న ప్రాంతాల్లో అన్ని రకాల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. స్థానికులు కూడా సహకరించాలని కోరారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	91,812
అమ్మకాలు:	96,256
నిల్వలు:	28,364

కామన్ వెరైటీ	(క్వింటా రూ.ల్లో)
334	9,500-13,400
నెంబర్5	10,000-12,500
341	10,000-13,300
4884	10,000-11,200
సూపర్ 10	10,000-12,600
తాలు	5,000- 6,500
స్పెషల్ వెరైటీ	
తేజ	10,000-14,000
బాడిగ	10,000-13,000
దేవనూరుడీలక్స్	10,000-12,500
ఆర్మూర్	9,800-11,200
తాలు	5,000- 6,500

-న్యూస్‌టుడే, మిర్చియార్డు

నగరంలో విద్యుత్తు శాఖ తనిఖీలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుంటూరులోని డి-1 సెక్షన్ పరిధిలో బ్రాడీపేట, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో గురువారం విద్యుత్తు విజిలెన్స్ బృందాలు తనిఖీలు చేపట్టినట్లు ఈఈ సీహెచ్.వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఈఈ టి.శ్రీనివాసబాబు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అనుమతించినది కాకుండా ఇతర కేటగిరీల్లో విద్యుత్తు వినియోగిస్తున్న 13 మందికి రూ.2.95 లక్షలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 216 మందికి రూ.11.35 లక్షలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. తనిఖీల్లో డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

గుంటూరు మెయిన్ బ్రాంచ్ (0605) హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ఫోన్: 8331015700

అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-I బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్ JLDM టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జంపని కృష్ణ బాబు గారు తేది 30.04.2025 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 92,59,68,294/- (అక్షరాల తొంభై రెండు కోట్లు యాభై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల రెండు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-I బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని **తేది 25.05.2025** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 25.05.2025, మ॥ 03.00 గం.ల నుండి మ॥ 04.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 25.05.2025, మ॥ 02.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం.1: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, ఎస్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్.నెం. 15-17-250, డి.నెం.579, **డాక్యుమెంట్ నెం. 462/2014 తేది.15.01.2014** ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి భర్త: శ్రీ జంపాని కృష్ణబాబు (కంపెనీ డైరెక్టరు) పేరున గల **605** చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావు గారి భూమి, దక్షిణం: తొలుచూరి ధనలక్ష్మి మరియు ఇతరుల భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి గారి స్థలం.

రిజర్వు ధర: రూ. 70,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,00,000/-

ఆస్తి నెం.2: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, సమీప ఎస్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్. నెం. 15-17-250, డి.నెం.579, **డాక్యుమెంట్ నెం. 463/2014 తేది. 15.01.2014** ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి పేరునగల **605** చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావు భూమి, దక్షిణం: జంపాని జయలక్ష్మి గారి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి స్థలం

రిజర్వు ధర: రూ. 70,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,00,000/-

ఆస్తి నెం.3: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, ఎస్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్.నెం. 15-17-250, డి.నెం.579, **డాక్యుమెంట్ నెం. 464/2014 తేది. 15.01.2014** ప్రకారం (శ్రీమతి జంపాని జయలక్ష్మి (కంపెనీ డైరెక్టరు) పేరునగల 605 చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. **హద్దులు:** తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావుగారి భూమి, దక్షిణం: జంపాని జయలక్ష్మి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి భూమి.

రిజర్వు ధర: రూ. 70,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,00,000/-

ఆస్తి నెం.4: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, ఎస్-హెచ్. 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్.నెం. 15-17-250, డి.నెం.579, **డాక్యుమెంట్ నెం. 465/2014 తేది. 15.01.2014** ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి, భర్త: (శ్రీ జంపాని కృష్ణబాబు పేరున గల **605** చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావు గారి భూమి, దక్షిణం: జంపాని జయలక్ష్మి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: తోట సుబ్బారావు ఇతరులకు అమ్మిన ఆస్తి మరియు 30 అడుగుల వెడల్పు గల రహదారి కొంతవరకు విక్రయించబడినది.

రిజర్వు ధర: రూ. 70,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,00,000/-

ఆస్తి నెం.5: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, మంగళగిరి రోడ్డు, బెస్ట్ ప్రైజ్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక, సమీప డి.నెం.15-15-123, డి.నెం. 514/2బి, సేల్ డీడ్ నెం. **7525/2012**, తేది. **27.05.2012** ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు పేరునగల 603 చ॥గ॥లు లేదా 504.16 చ॥మీ॥ ఖాళీ స్థలం యావత్తు. **ఐటమ్ నెం.1 (ఎ. 0.48 సెంట్లు)కు హద్దులు:** తూర్పు: శ్రీ కందుల వెంకటేశ్వర్లు మొ॥ వారి స్థలం-118 అ॥లు, దక్షిణం: శ్రీ సాదు సోమయ్య గారి ఆస్తి-46 అ॥లు, పడమర: చెరుకూరి నారాయణమ్మ, మొదలగు వారు అమ్మిన స్థలం-118అ॥లు, ఉత్తరం: కొంతవరకు డొంక మరియు చెరుకూరి నారాయణమ్మ రోడ్డు కొసం వదలిపెట్టిన భూమి-46 అ॥లు. ఈ హద్దులలో గల **603** చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 86,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 8,60,000/-

ఆస్తి నెం.6: గుంటూరు కార్పొరేషన్, సుధాపల్లి డొంక ఎక్సటెన్షన్, ఎస్. నెం. 943/ఎ, 943/బి, సమీప డోర్ నెం. 19-16-199, సేల్ డీడ్ నెం. **9078/2013**, తేది. **26.10.2013** ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు పేరుసగల **1113.2/9** చ॥గ॥ల ఖాళీ స్థలం. **హద్దులు:** తూర్పు: బాదినేని సత్యనారాయణ గారి మిగతా ఆస్తి, దక్షిణం: మేకల బిక్షాలు & ఇతరుల ఆస్తి, పడమర: బాదినేని పున్నమ్మ & ఇతరుల ఆస్తి, ఉత్తరం: కొంతవరకు ప్లాట్ నెం. 90, కొంతవరకు 30 అ॥ల వెడల్పు రోడ్డు, కొంతవరకు ప్లాట్ నెం.లు 75,46, ప్లాట్ నెం 45 కొంతవరకు 30 అ॥ల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 90,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 9,00,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331015700

ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 07.05.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 94757 50267.

EDUCATION

నర్సింగ్ (గర్ల్స్) MLT, వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిజియోథెరపీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. బాల బాలికలకు హాస్టల్ వసతి. M.S.M. College, Guntur. 73867 06839.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No.1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95420 36677, 95537 86677.

REAL ESTATE

GENERAL

రాజధాని అమరావతిలో గజం 4100/- కమర్షియల్ 10000/-, స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు 24 నెలల ఇన్‌స్టాల్మెంట్స్ ఫ్లాట్ 30 లక్షలు 15000 రెంటు. లోన్ కలదు. 96035 30555.

PLOT FOR SALE

GENERAL

ఆంధ్రరాష్ట్ర రాజధాని అమరావతి పులింగ్ ఏరియాకి దగ్గరగా ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు E5 రోడ్డుకి సమీపంలో అమరావతి మండలం చావపాడు గ్రామానికి ఆనుకొని ల్యాండ్ కన్వర్షన్ ప్లాట్లు (400) గజాల ప్లాట్లు 42 లక్షలకు అందుబాటులో కలదు. 89198 42715.

JOBS

Wanted Only Female - Admin Office any Degree & Accountant with 5 Years plus Exp. @ Mara Signex, Guntur. Ph: 94999 66666.

WANTED Male Administrative Staff Qualification Any Degree/ P.G. Age Limit: 25 to 45 Years. Salary upto 20,000/-. Location: Master Minds College, Nellore. Interested Candidates may Whatsapp their resume to the Contact Number: 89784 80430.

Wanted Helpers For packaging industry in Guntur. Good salary. Ph: 81799 68499, 98490 62613

A Reputed Real Estate Company Requires Female Telecallers & Marketing Executives, Salary, Commission & Incentives. Ph: 9182550046.

Looking for Senior Autoconer Fitter, Spinning Fitter, Production Manager, Maintenance Manager and Quality Manager for a Spinning Mill Company with Plant @ Medchal with Minimum Experience of 10 Years. ✆ 8187860597.

WALK-In-Interview: Sample Collection Boys, Disha Diagnostics, Old Club Road, Opp: Tulasi Hospitals, Kothapet, Guntur. Ph: 89789 88114.

వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణంలో ఏ.టి.అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్నిరకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 93989 91579.

నరసరావుపేట, మల్లమ్మసెంటర్‌లోని కిడ్స్ వరల్డ్ బట్టల షాప్ నందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Cell: 93923 40535.

గుంటూరు నందు పనిచేయుటకు టెలికాలర్స్ (F) ప్రమోటింగ్ టీం (M) కావలెను. Q: Any డిగ్రీ English Fluency is must అనుభవానికి ప్రాధాన్యత. జీతం: 15k to 20k. Freshers can also apply. Contact: 87499 77799.

అకౌంట్స్ అసిస్టెంట్ కావలెను. బీకాం, 3 సం॥లు కంప్యూటర్ అకౌంట్స్‌పై అనుభవం, తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పరిజ్ఞానం, రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

ఆఫీసులో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్, ఫ్లోర్ ఇన్‌ఛార్జ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. సంప్రదించగలరు. 99632 55441.

గుంటూరు మెయిన్ రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్ (A.P.) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 90598 12327, 96034 33369.

బ్రిలియంట్ స్టార్స్ ప్లే స్కూల్ పెదకాకానిలో పనిచేయుటకు "లేడీ టీచర్స్" కావలెను. మార్కెటింగ్ చేయగలిగే కాలేజీ విద్యార్థినులకు సమ్మర్ ఉద్యోగ అవకాశం, వసతి కలదు. & వెస్టర్న్ లేడీ డాన్స్ టీచర్ కావలెను. ✆: 73823 20815.

Wanted గుంటూరులో ప్రముఖ అకౌంటింగ్ సంస్థ యందు పనిచేయుటకు అనుభవంగల అకౌంటెంట్స్ మరియు క్లీనింగ్ స్టాఫ్ (స్త్రీలు) కావలెను. CV: hrbookxpert@gmail.com. ✆: 89193 01093

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్, బ్యాచ్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91541 52896.

గుంటూరు, హౌసింగ్ బోర్డు కాలని నందు పనిచేయుటకు డిగ్రీ (Freshers also) అర్హత గల కంప్యూటర్ మోనిటరింగ్ ఆపరేటర్ (Males Only) కావలెను. జీతం: రూ. 15,000/- నుండి 20,000/-. ✆: 98855 66044.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్ లోని సాంప్రదాయ పిండివంటలు స్వీట్‌షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ లేడీస్ కావలెను. 98665 15695.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు P.A. మరియు ఫ్రంట్ ఆఫీసు స్టాఫ్ (స్త్రీ) కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Qly: డిగ్రీ. సంప్ర॥ 95537 68889.

FACULTY/ TEACHERS

Wanted Faculty Akshara E.M. High School Challagundla (V), Nakarikallu (M), Palnadu (Dt) Pre-Primary School Level: Mother Teachers (only ladies) Primary School Level: 1st to 5th (All Subjects) (Only Ladies) High School Level: 6th to 10th (All Subjects). Spoken English Teacher, P.E.T.. Front Office: Computer Operator - DTP, Udise Plus Work and also Wanted Principle. Con: 95029 22661, 77300 77033

Wanted Experienced Teachers for All Subjects in Guntur from Pre-KG to 10th, IIT, PET. English Fluency is Must. ✆ 9447660603.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541